## ప్రజావాణికి 77 దరఖాస్తులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 11, ప్రభాతవార్త** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో 77ధరఖాస్తులు అందినట్లు డిఆర్ఓ హరిప్రియ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగ వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు ప్రజలు విచ్చేసి ధరఖాస్తులు, ఫిర్యాదులు, వినతిపత్రాలు అందించటం జరిగిందన్నారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పంపించి వెంటనే పెండింగ్‌లో పెట్టకుండ వాటిని పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తులు తీసుకుని మాట్లాడుతున్న డిఆర్ఓ హరిప్రియ, అధికారులు



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## కోళ్ల విషయంలో ఒకరి హత్య

**కీసర, మార్చి11, ప్రభాతవార్త:** కోళ్ల విషయంలో ఇద్దరి మధ్య జరిగిన గొడవలో ఒకరిని హత్య చేసిన సంఘటన ఆదివారం రాత్రి కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోదుమకుంట గ్రామంలో ఒరిస్సా రాష్ట్రం కుందమని జిల్లాకు చెందిన బబ్లు (26), కభీచంద్ర ప్రధాన్‌లు ఇద్దరు ఒకే గ్రామానికి చెందినవారు. ఇద్దరు బ్రతుకు దెరువు కోసం గోదుమకుంట గ్రామానికి వచ్చి ఒక కోళ ఫారంలో కూలీలుగా పని చేస్తున్నారు. ఇద్దరి మధ్య కోళ్ల పిల్లల కోసం కొట్లాడటంలో మాటామాటా పెరిగింది. ఆవేశంలో కభీచంద్ర ప్రధాన్ ఇంట్లోకి వెళ్లి కత్తి తెచ్చి బబ్లు కడుపులో పొడిచాడు. ఆపస్మారక స్థితిలో పడి ఉన్న బబ్లుని ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతినికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** జిల్లా లో గ్రామ పంచాయతి బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. సోమవారం టెలి కాన్ఫరెన్సు ద్వారా జిల్లాలో జరిగే అబివృద్ధి నిర్మాణ పనులలో గ్రామా పంచాయతి బిల్డింగ్ లేకుండ గ్రామా పంచాయతి ఉండకూడదని, నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి రోజు జరగాల్సిన పనులకు ఎన్ని మిల్లర్లు, ఎంత మంది లేబర్ ఉంటె ఎనులు త్వరగా పూర్తి చేయవచ్చు అనే విదంగా ముందుకెళ్ళాలని సూచించారు. అంచనా ల మేరకు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. మండల లో సిసి రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడ ఆగ కుండ పనులు జరగాలని, ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. పూర్తి చేసిన పనులకు తప్పనిసరిగా ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలనీ, ఈ నెల 15 వరకు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో సీసీ రోడ్లకు మంజూరైన నిధులతో అంచనాలను రూపొందించుకొంటూ సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరె న్స లో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### షాద్‌నగర్ ఎమ్మెల్యేవీర్లపల్లి శంకర్


జీవన్‌రెడ్డి నామినేషన్‌కు తరలి వెళ్లిన ఎమ్మెల్యే, తదితరులు

**షాద్‌నగర్, మార్చి 11, (ప్రభాతవార్త) :** వచ్చే ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా షాద్‌నగర్ నుంచి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి, మెఘారెడినడ, కసిరెడ్డి నారాయణరెడినడ, మధుసూదన్‌రెడ్డి, మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి చిన్నారెడ్డి తదితరులతో కలిసి జీవన్‌రెడ్డి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డి గెలుపొందడం తథ్యమని, ఇప్పటికే చాలా మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సహితం బీఆర్ఎస్ పార్టీకి సరియైన నాయకులు లేరని, ఉన్న సిట్టింగ్ ఎంపీలు సహితం పోటీ చేయడానికి భయపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని ఆపార్టీని ప్రజలు భూస్థాపితం చేశారని అన్నారు. గత ప్రభుత్వం హయంలో స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని, చేసిన పనులకు కూడా బిల్లులు రాక చెల్లింపులు లేక అనేక మంది ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన గుర్తు చేశారు. అందుకే పార్టీలకు అతీతంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీకి కట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టిన ఆర్డీఓ

**కొందుర్గు, మార్చి 11, (ప్రభాతవార్త) :** స్వంత భూమి రికార్డు ఇవ్వడం కోసం ఆర్మీ జవాన్ వద్ద 30 వేల రూపాయలు లంచం తీసుకున్న రెవెన్యూ సిబ్బంది గూర్చి సోమవారం షాద్‌నగర్ రెవెన్యూ డివిజన్ అధికారి మాధవరావు విచారణ ప్రారంభించారు. సోమవార తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆయన కార్యాలయంలోని అన్ని గదులను పరిశీలించి తహసీల్దార్ రమేష్‌కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ పూర్తయ్యిన తర్వాత వివరాలు తెలియజేస్తామని ఆయన విలేకరులకు చెప్పారు.


కొందుర్గు తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది సమాజాన్ని ముందుకు నడిపించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. మహిళలు విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, లింగ వివక్షత పూర్తి స్థాయిలో రూపుమాపాలని అన్నారు. లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు సంసిద్ధం కావాలన్నారు. ఇంటి నుంచి మార్పు ప్రారంభం కావాలని, మగపిల్లలు, ఆడపిల్లని వేరువేరుగా చూడకుండా ఇద్దరిని సమానంగా చూడాలన్నారు. ముఖ్యంగా పిల్లల్లో మార్పు తీసుకురావాలని, సమాజంలో పూర్తి స్థాయిలో లింగ వివక్షత రూపు మాపాలని, అప్పుడే నవ సమాజానికి నాంది పలుకుతుందన్నారు. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరని ఆయన తెలిపారు. సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు వారి నైపుణ్యాన్ని, పనితనాన్ని నిరూపించుకున్నారని, మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్ళినప్పుడే సమాజం ఇంకా అభివృద్ధి చెందుతున్న పేర్కొన్నారు. బాల్యవివాహాలు అరికట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని, గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు తల్లిదండ్రులను ఒప్పించి బాల్య వివాహాలు చేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు పౌష్టికాహారం అందజేస్తే వారికి పుట్టే బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవతుందన్నారు. ఆడపిల్లల చదువుపట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని, కుటుంబంలోని మహిళ అక్షరాస్యురాలు అయితే ఆ కుటుంబం బాగుపడుతుందని పేర్కొన్నారు. మహిళలు మహిళా సాదికారత కోసం కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ఇతర ఉద్యోగులు మహిళా నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారిణి జ్యోతి పద్మ మాట్లాడుతూ, లింగ వివక్షత లేకుండా ఆడపిల్లలను, మగ పిల్లాడిని సమానంగా చూడాలని, ఇద్దరికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవశ్యతక తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలు విద్య, వైద్యం, వ్యాపార ఇతర అన్ని రంగాలలో అన్నింటా ముందుండి ఉన్నతంగా రాణించాలన్నారు. బాలల సంక్షేమ సమితి ఛైర్ పర్సన్ వెంకటేశం మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబం మరియు సమాజం బాగుపడుతుందని, మహిళా ఉద్యోగులు పనిచేస్తున్న చోట మహిళలపై ఎలాంటి సంఘటనలు జరగకుండా కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళ అధికారులను, సిబ్బందిని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ అధికారి సుధారాణి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి మల్లేశం, మెప్మా, పిడి రవికుమార్, భూగర్భ జలవనరుల శాఖ అధికారిని దీపారెడ్డి, సివిల్ సప్లై అధికారి సుగుణ, బీసీ వెల్ఫేర్ అధికారి ఉపేందర్, డీపీఆర్ఓ చెనమ్మ, డివైఎస్ఓ హ ుమంతరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, ఎల్‌డీఎం రాంబాబు, సిడిపి ఓలు ప్రియదర్శిని, వెంకటేశ్వరమ్మ, కాంతారావు, విజ యలక్ష్మి అంగన్వాడీ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


డీపీఆర్ఓ చెన్నమ్మను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి


కీసరగుట్టలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పూర్ణాహుతిలో పాల్గొన్న ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, ఈఓ నరేందర్

## పూర్ణాహుతితో ముగిసిన కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు

**కీసర, మార్చి11, ప్రభాతవార్త:** తెలంగాణాలోనే సుప్రసిద్ద శైవక్షేత్రమైన కీసరగుట్టలో ఈ నెల 6వ తేదీ నుండి 11వ తేదీ సోమవారం వరకు నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్ణాహుతితో ఘనంగా ముగిసాయి. ఆలయ వేద పండితులు శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి మహాన్యాస రుద్రాభిసేకం, సామూహిక అభిషేకాలు, రుద్రస్వాహకార హోమం, క్షేత్రదిగ్బలి, పూర్ణాహుతి, వేద ఆశీర్వచనంలో బ్రహ్మోత్సవాలు ముగిసాయి. బ్రహ్మోత్సవాలలో చివరి రోజు స్వామికి ప్రీతి పాత్రమైన సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఈఓ నరేందర్, ఫౌండర్ ట్రస్టీలు, తటాకం నారాయణశర్మ, రమేష్‌శర్మ, ఉమాపతిశర్మ, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### స్వామివారి సేవలో ఎమ్మెల్యే

కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగమైన సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, వేద పండతులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మహామండపంలో స్వామి వారి ఆశీర్వచనాలు అందజేసి శాలువాతో సన్మానించి తీర్ద ప్రసాదాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాయిల శ్రావణ్‌కుమార్ గుప్తా, బొడుసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన చేస్తున్న సిపిఐ నాయకులు

### కలెక్టరేట్ వద్ద సిపిఐ నాయకుల నిరసనలు
### గతలో ఫిర్యాదు చేసిన స్పందన కరువు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 11, ప్రభాతవార్త** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాలు అవుతున్నాయని, గత రెండేళ్ల నుంచి జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణిలో పలుసార్లు ప్రభుత్వ భూములు కాపాడాలని ఫిర్యాదులు చేసినా అధికారుల స్పందన లేదని దీన్ని నిరసిస్తూ ప్రజావాణిలో గతంలో ఇచ్చిన ఫిర్యాదు పత్రాలను ఇక్కడే దగ్ధం చేయటం జరిగిందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఉమా మహేశ్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఐ నాయకులు ప్రభుత్వ భూములు కాపాడాలంటూ చెరువు, కుంటలు కబ్జాలు అవుతున్నట్లు వాటిని అరికట్టాలని, ప్రజావాణిలో పలు సార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు స్పందించకపోవటం దారుణమని నిరసిస్తూ ఆ ఫిర్యాదు, వినతి పత్రాలను దగ్ధం చేస్తున్నా మన్నారు. గత రెండేళ్ల నుంచి పోరాడుతున్నా అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోకపోవటం దారుణమన్నారు. ప్రజావాణిలో ఇచ్చి ఫిర్యాదు పత్రాలకు విలువ లేకుండ పోతున్నాయని, చెత్తబుట్టలో వేసినట్లు అవుతుందని, వీటిని దగ్ధం చేస్తున్నామన్నారు. సిపిఐ కార్యదర్శి ఉమా మహేశ్, కార్యవర్గసభ్యులు హరినాథ్‌లు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు ఉన్నట్లు చాలా చోట్ల కబ్జాలకు గురైనట్లు సిపిఐ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములు కాపాడాలని అదికారులకు వినతిపత్రాలు ఇస్తూ వస్తున్నామని అధికారుల స్పందన కరువైందన్నారు. ప్రభుత్వ భూములను, చెరువు, కుంటలను కబ్జాల నుంచి కాపాడాలని అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాస్, ప్రవీణ్, సహదేవ్‌రెడ్డి, మండల నాయకులు ఇమామ్, నర్సింహ్మారెడ్డి, ప్రభాకర్, సామెల్, ఆశప్ప, సతీష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి


కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని అధికారులకు అందజేస్తున్న రాథోడ్ సంతోష్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేడ్చల్, మార్చి 11, ప్రభాతవార్త** మేడ్చల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని ఏళ్ల తరబడిగా ఎస్ఎఫ్ఐ పోరాటాలు చేస్తున్నట్లు జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రాథోడ్ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీకళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టరేట్‌లో అధికారులకు ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంకు వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని చెప్పకపోవటం బాధాకరమని అన్నారు. ఏళ్ల తరబడిగా ప్రభుత్వ డిగ్రీకళాశాల కోసం వినతిపత్రాలు ప్రభుత్వానికి అందజేస్తున్నా స్పందన లేదని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సిఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందులతో డిగ్రీ చదువులు ప్రైవేట్ కళాశాలల్లో చదవలేక పోతున్నారని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించటానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శులు ఎం.కిరణ్‌కుమార్, కె.మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బైక్ ర్యాలీతో కార్యకర్తల్లో ఉత్సాహం

### పాల్గొన్న ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

**ఘట్‌కేసర్, మార్చి 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో సోమవారం బిజెపి బైక్ ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. బోడుప్పల్ మల్లన్న దేవస్థానం నుంచి ఘట్‌కేసర్ వరకు జరిగిన ర్యాలీలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ముఖ్య అతిధిగా పాల్గొని స్ప్లెండర్ బైక్ నడిపి కార్యకర్తలను ఉత్సాహ పరిచారు. నాయకులు, కార్యకర్తలు బిజెపి జెండాలు చేతబూని నినాదాలు చేస్తూ ర్యాలీని ఘట్‌కేసర్ వరకు కొనసాగించారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ప్రారంభించగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. ఉమ్మడి ఘట్‌కేసర్ మండలంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల బిజెపి అధ్యక్షుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పూల మాళ వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జిల్లాల తిరుమలరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ అమరం మోహన్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పవన్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, పోచారం అధ్యక్షులు సురేశ్‌నాయక్, బోడుప్పల్ ఎంసీ అధ్యక్షులు శ్రీనివాస్, పీర్జాదీగూడ ఎంసీ అధ్యక్షులు నమిలికొండ అనిల్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి గుండ్ల రామతీర్థ, నాయకులు గుండ్ల బాల్‌రాజ్, మెడబోయిన నరేశ్, సాయికృష్ణ, సిద్దిరాజు, రవిశంకర్, విక్రాంత్‌రెడ్డి, సురేంద్ర, సిద్దార్థ, సంతోష్, పవన్‌దేవ్, పల్లె శివ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి రాజేందర్

## ఫ్రూట్ జెల్లి ఆహార పదార్థంలో విషపూరితమై కాళ్ళజెర్రి దర్శనం

**కందుకూరు, మార్చి 11, ప్రభాతవార్త:** ఫ్రూట్ జెల్లిలో కాళ్ళజెర్రిలు కనిపించడంతో విస్తుపోయిన వినియోగ దారుడు చూడకుండా తింటే పరిస్థితి ఏమిటని ఆందోళనకు గురైన చెన్నారెడ్డి కుటుంబం. బాదితుని కథనం ప్రకారం వివరాలు ఈవిదంగా ఉన్నాయి. మండల పరిధిలోని కొత్తగూడ చౌరస్తాలో నివాసం ఉంటున్న కె చెన్నారెడ్డి ఈనెల 3 వ తేదీనాడు శంషాబాద్ సమీపంలోని మెట్రోలో ఫ్రూట్ జెల్లి కొనుగోలు చేశారు. కుటుంబ సభ్యులు పిల్లలతో కలిసి అధివారం సాయంత్రం తినడానికి ఫ్రూట్ జెల్లి ప్యాకెట్‌ను తెరవడంతో అందు లో కాళ్ళ జెర్రి పురుగు మరోకరకం పురుగు కనిపించడంతో విస్తుపోయి నోరెల్లబెట్టారు.

మెట్రో లాంటి వస్తువిక్రయ కేంద్రాలలో కొనుగోలు చేసిన పధార్థాలు సహితం నాసిరకంగా విషతు ల్యంగా ఉన్నాయని ఇది భాద్యతా రాహిత్యమని విష తుల్యమైన ఈ పదార్థాన్ని చూదకుండా తింటే పరిస్తితులు ఎలా ఉండేవని దేవుడు కాపాడాడని చెన్నారెడ్డి అందోళన వ్యక్తం చేశారు. నాసిరంకం పదార్థాల విక్రయ కేంద్రాలపైన అధికారులు దృస్టిపెట్టాలని ఖటిన చర్యలు తీసు కోవాలని కోరారు.



ఫ్రూట్ జెల్లి ప్యాకెట్‌లో కాళ్ళజెల్లి ఉన్న దృశ్యం

## మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

### చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**వికారాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్లో రుద్రమదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో ఎంపిక చేయబడిన 800 మంది మహిళలతో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలు స్వశక్తితో ఎదగాలని, సమాజంలో ఒక కుటుంబంలో కొడుకు, కూతురు ఉంటే కొడుకుని ప్రైవేటు స్కూల్ కు, కుతురిని ప్రభుత్వ పాటశాలకు పంపి విద్య నేర్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడవాళ్లపై చిన్ననాటి నుంచి చులకన భావాన్ని తల్లిదండ్రులు చూపిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు గొంతెత్తి సమాజంలో మార్పు వచ్చేలా ప్రతి మహిళ తన గళాన్ని వినిపించాలని తెలిపారు. మహిళలు, యువకులు వేగంగా దేశాన్ని ముందుకు నడపాలని మోడీ చెబుతుంటారని గుర్తు చేశారు. మోడీ ప్రవేశ పెట్టె ప్రతి పథకం కుల, మత రహితంగా ఉంటూ దేశంలోని ప్రతి ఒక్కరికి ఉపయోగ పడె విధంగా ఉంటాయన్నారు, భారత దేశాన్ని 10 వ స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువచ్చిన ఘనత మోడీ కే దక్కుతుందన్నారు. 2047 సంవత్సరం వరకు ప్రపంచ దేశాల్లో భారతదేశం మొదటి స్థానం లో నిలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జి,స్వాతి, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు సదానంద్‌రెడ్డి, సినీ నటీ ఝాన్సీ, లావణ్యరెడ్డి, డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలో చేరిన బందయ్యగౌడ్

**నవాబుపేట, మార్చి 11, ప్రభాతవార్త** మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కౌకుంట్ల బందయ్యగౌడ్ సోమవారం బిఆర్‌స్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముందునుంచే స్థానిక నాయకత్వంపైన అసంతృప్తితో ఉన్న ఆయన అసెంబ్లీ ఎన్నికముందు ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రోత్స హంతో తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చరుకుగా పాల్గొన్నారు. ఆయన సోమవారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి భీంభరత్ ఆధ్వ ర్యంలో బందయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**కేశంపేట, మార్చి 11, ప్రభాతవార్త** మండలపరిధిలోని దేవునిగుడి తండాకు చెందిన కేతావత్ చాప్లి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న కేశంపేట జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి మృతురాలి అంత్యక్రియల నిమిత్తం 5000 వేల రూపాయలను వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సొంత గూటికి సంతాపూర్ ఎంపిటిసి



**కేశంపేట, మార్చి 11, ప్రభాతవార్త** కేశంపేట మండలం బిఆర్ఎస్ పార్టీకి చెందిన సంతాపూర్ ఎంపిటిసి రాజు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంపిటిసి రాజుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూడ వీరేశం కొత్తపేట సింగిల్ విండో డైరెక్టర్ రంగు శంకర్ కొత్తపేట మాజీ సర్పంచ్ జగదీశ్వరప్ప కరుణాకర్ రెడ్డి శ్రీరాములు తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కాకునూరులో రథోత్సవం

**కేశంపేట, మార్చి 11, ప్రభాతవార్త** మండల పరిధిలోని కాకునూరు గ్రామ పరిధిలోని వెలసిన శ్రీ మహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మహాశివరాత్రిని పురస్కరించుకుని మహాలింగేశ్వరస్వామి దేవాలయంలో గత ఐదు రోజుల నుంచి అంగరంగ వైభవంగా వేలాది మంది మహాలింగేశ్వరస్వామిని భక్తులు దర్శించుకున్న సంగతి తెలిసిందే. సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు మహాలింగేశ్వర స్వామి దేవాలయం నుంచి కాకునూరు గ్రామానికి చేరుకున్న రథోత్సవంపై ఊరేగింపు చేపట్టారు. ఈ రథోత్సవంలో ఆలయ అర్చకులు మహాలింగేశ్వరస్వామి మరియు మహాలింగేశ్వర స్వామి దేవస్థానకమిటీ చైర్మన్ తాళ్ల నరసింహగౌడ్ సభ్యులు చెట్టెముని చిట్టెమోని సింహం ముదిరాజ్ కోరుడు నర్సింలు జట్టూరి జయమ్మ నాగిరెడ్డి కోరోడు శ్రీశైలం ఎదురే మల్లేష్ పంది లింగం జట్టూరి నరేందర్ రెడ్డి కోపని భీమయ్య పర్వతాలు మల్లారెడ్డి రవీందర్‌గౌడ్ హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, నీటీ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం

### -ప్రత్యేకాధికారి శ్రద్ధ చూపి పరిష్కరించాలి

**ఘట్‌కేసర్, మార్చి 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ పరిధిలో పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఎంపిటీసీ పులకంటి భాస్కర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. చౌదరిగూడ గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం ఆయన మాట్లాడుతూ పంచాయతీ పాలకవర్గం ముగిసినప్పటి నుంచి పరిపాలన అధ్వాన్నంగా మారిందనా న్నరు. చౌదరిగూడలోని 60 కాలనీలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు నెలకొన్నాయని గ్రామకార్యదర్శి శశికుమార్‌కు తెలియజేయగా ప్రత్యేకా ధికారి అనుమతి, ఎంబీ లేకుండా ఏలాంటి పనులు చేయలేమని చెప్పారని తెలిపారు. మక్తాలోని అంగన్‌వాడీ, డ్వాక్రాభవనం ఆవరణలో డ్రైనేజీ నీరుచేరి దుర్గంధం వెదజల్లుతుందని పిల్లలు, మహిళలు రాలేని పరిస్థితి నెల కొందని, పలు చోట్ల డ్రైనేజీ, నీటి పైపులైన్ మ్యాన్‌హోల్లు ధ్వంసమైనా ఏలాంటి మరమ్మత్తులు చేపట్టడం లేదని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగడంలేదని స్థానికులు అనేకసార్లు సమాచారం ఇచ్చినా అధికారులు స్పందించడం లేదని తెలిపారు. జిల్లా స్థాయి అధికారిని గ్రామ ప్రత్యే కాధికారిగా నియమించడంతో ఆయన ఇక్కడి ప్రజల సమ స్యలపై అవగాహన లేకుండా ఉన్నారని మరమ్మత్తులకు కూడా డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో తయారు అయ్యిందన్నారు. కలెక్టర్‌కు సమస్యలపై ఫిర్యాదు చేస్తానని భాస్కర్‌రెడ్డి తెలిపారు.

## నందిగామలో బిఆర్ఎస్ పార్టీకి బీటలు

### కాంగ్రెస్‌గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యే సమక్షంలో కాంగెస్‌పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**నందిగామ, మార్చి 11, ప్రభాతవార్త** నందిగామ మండలంలోని బిఆర్ ఎస్ పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. సోమవారం కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు జంగ నరసింహులు యాదవ్ ఆధ్వర్యంలో షాద్‌న గర్ ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో సుమారు 15 మంది బిఆర్ఎస్‌నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు చేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారిలో ఎర్రగారిక కృష్ణ నడికూడి శ్రీను ఏపూరి రఘు ఎడ్లకాడి శివ గంగిశెట్టి శ్రీకాంత్ బొమ్మగల ప్రవీణ్ కోరని కృష్ణలు ఉన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రాంరెడ్డి ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి కొమ్ము కృష్ణ దేపల్లే కుమార్‌గౌడ్ నాయకులు ఏ శ్రీకాంత్‌గౌడ్ కుందారం వెంకటరెడ్డి రామస్వామిగౌడ్ బిజంగయ్య గౌడ్ చించోడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఎలక్ట్రిక్ వాహనాలతో కాలుష్యం దూరం

ఎలక్ట్రిక్‌వాహనాల వాడకం ద్వారా కాలుష్యంతగ్గుతుందని ఓలాఎస్1 పోర్ట్‌ఫోలియో కాకినాడ సర్పవరండీలర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఓలా ఎలక్ట్రిక్ తనఎస్1స్కూటర్ పోర్ట్‌ఫోలియోపై మార్చి నెలలో తగ్గింపును ప్రకటించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని వేగవంతం చేయడానికి ఈ తగ్గింపు ఇస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.



వెంకమ్మగూడలో శివపార్వతుల కల్యాణ మహోత్సవ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే తదితరులు

## కమనీయం.. రమణీయం..!

### వైభవంగా శివపార్వతుల కళ్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే శంకర్

**నందిగామ, మార్చి 11, ప్రభాతవార్త** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నందిగామ మండలంవెంకమ్మగూడలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు ధరూర్ సతీష్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతా ప్‌రెడ్డి మాజీ జెడ్పిటీసీ శ్యాంసుదర్‌రెడ్డి ఎంపిపి ప్రియాంక శివకుమా ర్‌గౌడ్ లు హాజరై పూజల్లో పాల్గొన్నారు.

## 2008,డిఎస్సీ,డిఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయండ

### సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ కలిసిన అభ్యర్థులు



సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసిన మోమోరండం అందజేసిన డీఎస్సీ,ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులు

**వికారాబాద్,మార్చి 11, ప్రభాతవార్త;** 2008, డిఎస్సీలో క్యాలిపై అయిన ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సభాపతి నివాసంలో గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి మోమోరండం అందజేశారు. 2008,డిఎడ్ అభ్యర్థులు న్యాయం చేయాలని నేడు జరిగే కేబినేట్ సమావేశంలో 2008, ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థుల సమస్య పరిష్కరించాలని వేడుకోవడం జరిగిందన్నారు. ఈసందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ. గతంలో డిఎడ్ 2007,2009, ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులు 2008, డీఎస్సీలో వెలువడిన నోటిఫికేషన్‌లో అవకాశం ఇవ్వాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాని కోరడం జరిగిందని కానీ ప్రభుత్వం తప్పిదం వల్ల ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు 2008, డిఎస్సీలో అవకాశం ఇవ్వలేదని దింతో అభ్యర్థులమంతా కోర్టును అశ్రయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు, ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు అకాడమీక్ క్యాలెండర్‌లోప్రకారం 21,రోజులు తక్కువ ఉండటంతో అవకాశం ఇవ్వలేకపోయారన్నారు. దింతో అభ్యర్థులమంతా కోర్టును అశ్రయించి కోర్టు ఆర్డర్ ద్వారా 2008,డీఎస్సీలో అభ్యర్థులమంతా పరీక్ష రాయడం జరిగిందన్నారు. 2008,డిఎస్సీలో సెలక్షన్ లిస్టు, మెరిట్ లీస్టులో పేర్లు ఉన్నాయని ఒరిజినల్ సర్టిఫికేట్స్ కుడా వేరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. కానీ ప్రైవేటు డిఎడ్, అభ్యర్థులకు కోర్టు ద్వారా సెలక్షన్ అయిన అభ్యర్థులను ఉద్యోగాలు ఇవ్వకుండా విత్‌ఓల్డ్‌లో పెట్టి అన్యాయం చేసిందని వాపోయారు. దింతో కోర్టు ఆర్డర్ ఇచ్చిన అప్పటి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా మాకు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి విద్యాశాఖ మంత్రిగా ఉన్నా దోక్క మాణిక్ వరప్రసాద్‌ను కుడా కలిసి మాకు న్యాయం చేయాలనికోరాడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వాలు మాకు న్యాయం చేయలేదని 2008, డీఎస్సీలో ఉద్యోగాలు కల్పించకుండా విత్‌ఓల్డ్‌లో పెట్టి మాకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. 2008,డీఎస్సీలో కోర్టు ద్వారా పరీక్షలు రాసిన అభ్యర్థులు నేడు జరిగే క్యాబినేట్ సమావేశంలో మాకు న్యాయం చేయాలని కోరాడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కవిత, శరత్‌సింగ్, జగన్నాథ్‌రెడ్డి, రఘు, పవన్, వెంకటేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

### గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో

## తోల్కట్టలో ఉచిత వైద్య శిబిరం



మందులు అందజేస్తున్న దృశ్యం

**మొయినాబాద్, మార్చి 11, ప్రభాతవార్త** మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామ మాజీ సర్పంచ్ బుల్లిగిద్ద సత్యనారాయణ గ్రామంలో హోమ్ అప్ ఆశ్రమం సంస్థల ద్వారా గ్రామంలో సత్యనారాయణ తల్లి బొలిగిద్ద లక్ష్మమ్మ బాల్‌రాజ్ జ్ఞాపకార్థంగా ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సత్యనారాయణ వధువు సంఘం చర్చ్ బిషప్ రెవరెండ్ స్టాండ్లీ క్రిష్టఫర్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాప్ ద్వారా మాగ్రామంలో ఉన్నటువంటి ఎంతో మంది నిరుపేదలకు మేలు జరుగుతుందని ఆశించి ఈ శిబిరం పెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో పేదలైన గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 350 మందికి కళ్ల అద్దాలు పంపిణీ చేయడం, మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్‌బోలిగిద్ద సత్యనారాయణ, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు మొక్క వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ అమిత్‌ఖాన్ మండల ఎస్సీ సెల్ కార్యదర్శి బోడ జంగయ్య కత్తుల శంకరయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాకలి శ్రీశైలం ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కొండన్నగూడ ఎంపీటీసీ

### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

**షాద్‌నగర్, మార్చి 11, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం కొండన్నగూడ గ్రామ ఎంపీటీసీ పాత్లావత్ లక్ష్మీ నాయక్ సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమాక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఎంపీటీసీని పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ఆమె గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ప్రస్తుత రాజకీయా పరిణామాల్లో భాగంగా నేడు ఎమ్మెల్యే సమాక్షంలో మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





యాచారం మీ సేవ కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్ అయ్యప్ప

## నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలి

### తహసీల్దార్ అయ్యప్ప

**యాచారం మార్చి11,ప్రభాతవార్త :** నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని తహసీల్దార్ అయ్యప్ప పేర్కొన్నారు. సోమవారం యాచారం కేంద్రంలోని సాగర్ రహదారిపై గల ఎస్వీ ఇన్ఫోటెక్ మి సేవ కేంద్రాన్ని యాచారం తహసీల్దార్ అయ్యప్ప ఆర్ఐలతో కలిసి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ...మీ సేవ చిహ్నం సూచికలను చిహ్నాలను ఏర్పాటు చేయాలని ధరల నియంత్రణ పట్టికను సూచిక బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని నిర్లక్ష్యం వహించరాదని వినియోగదారులకు సరైన సమాచారం అందజేస్తూ అధికారులతో వినియోగదారులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి



మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

**యాచారం మార్చి11,ప్రభాతవార్త :** ఎక్కడ మహిళలు అభివృద్ధి చెందుతారో అక్కడ సమాజాభివృద్ధి జరుగుతుందని పలువురు పేర్కొన్నారు. సోమవారం యాచారం మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని టిఎస్‌యుటిఎఫ్ యాచారం కమిటీ ఆధ్వర్యంలో కెజిబివిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, లింగ వివక్షలేని, అసమానతలు లేని సమాజ స్థాపనకు ప్రభుత్వం నిరంతర చర్యలు చేపట్టాలని అందుకోసం అభ్యుదయ శక్తుల పోరాటాలు కొనసాగుతూనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జగన్నాథ్, మండల అధ్యక్షులు నర్సింహా, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కౌన్సిలర్ మోతీలాల్, మండల ఉపాధ్యక్షులు ధన్ రాజ్, టిఎస్‌యుటిఎఫ్ మహిళా సభ్యులు అలివేలు, సరిత, మంజుల, అరుణమ్మ, భాగమ్మ, మండల కార్యదర్శులు, యాదయ్య, మదార్, జగదీష్‌లు, పాల్గొన్నారు.

## మొల్లమాంబ విగ్రహాలు ఏర్పాటు చేయాలి



మొల్ల జయంతిలో పాల్గొన్న కుమ్మర సంఘం నాయకులు

**యాచారం మార్చి11,ప్రభాతవార్త :** మార్చి 13న నిర్వహించే మొల్లమాంబ జయంతి ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా మండలాల వారిగా ప్రభుత్వమే నిర్వహించాలని మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....మొల్లమాంబ జయంతి ఉత్సవాలు ట్యాంక్ బాండ్ పై కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మండలాల వారిగా ప్రభుత్వమే ఘనంగా నిర్వహించాలని కుమ్మర సంఘం తరపున పిలుపునిచ్చారు. అదేవిధంగా మండలాల వారిగా కుమ్మర సంఘం ఆధ్వర్యంలోనే విగ్రహాల ఏర్పాటు చేశామని అన్నారు. కుమ్మర సంఘం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఆయా మండలాలలో భవనం ఏర్పాటు కోసం స్థలం కేటాయించి అభివృద్ధి కృషి చేయాలని పేర్కొన్నారు.

## సాధాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

### హాజరుకాని అధికారులపై చర్యలు తప్పవు : జెడ్పిటీసీ




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి విజయలక్ష్మీ

**ధారూర్, మార్చి 11, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఎంపిపి విజయలక్ష్మీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సాధారణ సర్వసభ సమావేశం సాధాసీదాగా కొనసాగింది. సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో గ్రామాలకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశారు. గ్రామాలలో తాగునీటి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఎంపిపి అధికారులకు సూ చించారు. గత మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు రాకపోవడంతో వారి తీరుపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి నేపథ్యంల్లో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. మండల పరిధిలో మున్నూరు సోమరంలో 100కుపైగా లీకేజీ కారణంగా తాగునీరు వృధా అవుతుందని ఎంపిటిసి రవి సభ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే ఏదో సమా ధానం చెబుతూ దాటవేసున్నారు. వారంలో రెండు రోజులు తప్పకుండా నీళ్ల రావాలని ఆయన పేర్కొన్నారు. స్పందించిన అధికారులు గ్రామంలో తాగునీటి సరఫరా గురించి క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులకు సూచిం చారు. అంగన్‌వాడీ కేంద్రాల తీరు అధ్వానంగా ఉందని తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు హాజరు కాకపోతే ఆ సమస్యను ఎవరికి చెప్పాలని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సుజాత మాట్లాడుతూ అధికారులు సమన్యాయంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఆడిట్ ఆఫీసర్ వీరభద్రరావు తహసీల్దార్ సాజిదాబేగం మిషన్ భగీరథ డిఈ రత్నప్రసాద్ నాయబ్ తహసీల్దార్ విజయ్ కుమార్ ఎంపిటిసిలు బసప్ప ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



రైటప్: ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## ఈసి చంద్రశేఖర్ గౌడ్ భువనగిరి టికెట్ ఇవ్వాలని వినతి

**ఆదిభట్ల మార్చి11,ప్రభాతవార్త :** ఆదిభట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈసి చంద్రశేఖర్ గౌడ్ (మామ)కు భువనగిరి పార్లమెంటు టికెట్ ఇవ్వాలని కోరుతూ ఇబ్రహీంపట్నం నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, సినియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈసి శేఖర్ గౌడ్ మామకి పార్లమెంట్‌లో భువనగిరి టికెట్ వచ్చేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ టికెట్ వచ్చేలా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాతనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కొతనత ప్రవీణ్ ఆర్థిక గౌడ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, అబ్దుల్లాపూర్ మెంట్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, పాండురంగారెడ్డి, మాజీ ఎంపిటిసి నారాయణ రెడ్డి, యాచారం మండలం వ్యవసాయం సొసైటి బ్యాంకు చైర్మన్ నాయుడు సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ సర్పంచ్ కప్పరి లక్ష్మయ్య, ఎంపిటిసి మంకాల శేఖర్ రెడ్డి, యాచారం వైస్ ఎంపిపి రామకృష్ణ, మంచాల మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గల ,మంచాల మండల వ్యవసాయ సొసైటి బ్యాంక్ చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, కొఆప్షన్ సభ్యులు ఎండి వహీద్, ముచ్చర్ల వెంకటేష్ యాదవ్, తాళ్లపల్లి కృష్ణ, బాలయ్య యాదవ్, జంగయ్య గౌడ్, ఉడుతల సతీష్ గౌడ్, ఎండి అలీ, రావుల భాష కురుమ, గంబలపల్లి బుగ్గ రాములు, ముత్యాల శ్రీహరి ముత్యాల నరేష్, సీనియర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు తనవంతు సహాకారాన్ని అందజేస్తా

### మాజీ సర్పంచ్ పెంటయ్య



**పూడూరు, మార్చి 11, ప్రభాతవార్త :** పేదలకోసం తనవంతు సహాకారాన్ని అందజేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ రాకంచెర్ల పెంటయ్య పేర్కొన్నారు. పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన సాయి అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సోమవారం మృతుడు సాయి కుటుంబ సభ్యులకు పెంటయ్య సొంతంగా రూ.50వేల నగదు ఆర్థికసహాయం అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు సాయి చిన్నతనంలోనే రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం అన్నారు. మృతుడిది నిరుపేద కుటుంబమని, అతనికి భార్యతోపాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నందున తనవంతుగా ఆర్థికసాయం అందిచానని వివరించారు. అదేవిధంగా సోమన్‌గుర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి రూ.51వేలు విరాళం పెంటయ్య అందజేయగా, రాకంచెర్ల గోపాల్ రూ.21 వేయి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ నాయకులు వెంకటేష్, బందయ్య, భాను తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిగుడిలో ఘనంగా ప్రత్యేక పూజలు



**పూడూరు, మార్చి 11, ప్రభాతవార్త :** పూడూరు మండల కేంద్రం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ప్రతి అమావాస్య తర్వాత వచ్చే మొదటి సోమవారం దేవాలయంలో కార్యక్రమాలు కొనసాగుతూ ఉంటాయి. ఇందులో భాగంగా ఉదయం గుడి ఆవరణలో భక్తులు యజ్ఞాలను నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు. దీంతో ఆలయం ఆవరణ అంతా బ్రహ్మంగారి నామస్మరణతో మార్మోగింది. కార్యక్రమాలకు హాజరైన భక్తులకు ఆలయ ధర్మకర్త రాములుచారి అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా, పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## హకీంపేట్ ఆర్టీసి డిపో వద్ద కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

**శామీర్‌పేట, మార్చి 11, ప్రభాతవార్త**

హకీంపేట్ ఆర్టీసి డిపో వద్ద ఆర్టీసి ఉద్యోగులకు ప్రభుత్వం 21శాతం పిఆర్‌సి ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తు కాంగ్రెస్ నాయకులు, ఆర్టీసి ఉద్యోగులు సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్ ఆర్టీసి డిపోలో ఆర్టీసి ఉద్యోగులకు రాష్ట్ర వ్యాప్తంగ పిఆర్‌సి 21శాతం ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు. సిఎం, డిప్యూటీ సిఎం, రవాణామంత్రిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని, అన్ని విధాలుగ ఆదుకుంటుందన్నారు. ఆర్టీసి కార్మికులకు పిఆర్‌సి 21శాతం ప్రకటించటంతో ఆర్టీసి ఉద్యోగుల్లో సంతోషం వ్యక్తం అవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కకు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లకు పార్టీ నాయకులు, ఉద్యోగులు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, ఎంసిపల్లి అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, కౌన్సిలరు ఎస్.మధుసూదన్‌రెడ్డి, తూంకుంట మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్ యాదవ్, శామీర్‌పేట ఉమ్మడి మండల పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

